## 118. సఫా మరియు మర్వహ్ కొండలపై నిలుచుని చదువు దుఆలు

إِنَّ ٱلصَّفَا وَٱلْمَرْوَةَ مِن شَعَآئِرِ ٱللَّهِ أَبْدَأُ بِمَا بَدَأَ اللّٰهُ بِهِ.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు సఫా కొండ వద్దకు రాగానే ఈ దుఆ చదివే వారు.

**236. ఇన్నస్సఫా వల్ మర్వత మిన్ షఆ ఇరిల్లాహి అబ్దవు బిమా బదఅల్లాహు బిహీ.**

సఫా మర్వాలు నిశ్చయంగా అల్లాహ్ యొక్క చిహ్నాలు, అల్లాహ్ ప్రారంభించిన స్థలం నుండే నేను కూడా ప్రారంభించుచున్నాను.

*ప్రవక్త ముహమ్మద్ (స) సఫా గుట్ట నుండి సయీని ప్రారంభిస్తారు దానిపై ఎక్కి కాబతుల్లాను చూసి ఖిబ్లా వైపు ముఖాన్ని త్రిప్పి ఇలా ముడు సార్లు పఠిస్తారు.*

لَا إِلَهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، لَهُ الْمُلْكُ
وَلَهُ الْحَمْدُ وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ، لَا إِلَهَ إِلَّا

أَنْجَزَ اللهُ وَعْدَهُ، وَنَصَرَ عَبْدَهُ، وهَزَمَ الأَحْزَابَ وَحْدَهُ

**లాఇలాహ ఇల్లాల్లాహు వహ్‌దహు లా షరీక లహు లహుల్ ముల్కు వలహుల్ హమ్‌దు వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్. లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు అన్‌జజ వఅదహు వ నసర అబ్‌దహు వ హజెమల్ అహ్‌జాబ వహ్‌దహు.**[1] *(మర్వా పైన కూడా ఇదే దుఆ చేసారు)* అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హులు ఎవరూ లేరు, ఆయన ఒక్కడే. ఆయనకు సరి సమానులు లేరు. రాజ్యాధికారము ఆయనదే. సర్వస్తోత్రములు ఆయనకే చెల్లును. ఆయనే అన్నింటిపై అధికారం కలవాడు. అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హులు ఎవరూ లేరు, ఆయన ఒక్కడే. ఆయన తన వాగ్దానాన్ని నెరవేర్చాడు. తన దాసునికి సహాయం చేసాడు, ఆయన ఒక్కడే శత్రు వర్గాలను చిత్తుగా ఓడించాడు. (ముస్లిం, నిసాయి).

1. ముస్లిం 2/888, సూరతుల్ బఖర ఆయత్ 258 నుండి.